సమస్యలుంటే సాక్షికి చెప్పండి

మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింద ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి

9705347494

నంబర్‌ను సంప్రదించండి


## క్లుప్తంగా

### 4వ వార్డులో జెడ్సీ పర్యటన



స్థానికులతో మాట్లాడుతున్న జెడ్సీ బొడ్డేపల్లి రాము

కొమ్మాది: జీవీఎంసీ 4వ వార్డు చేపలుప్పాడలో జోన్-1 జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము శుక్రవారం ఉదయం పర్యటించారు. కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబుతో కలసి పర్యటించిన ఆయన కుల గణన సర్వే ఏవిధంగా జరుగుతుందో వలంటీర్లను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య నిర్వహణపై ఆరా తీశారు. తాగునీరు, వీధిదీపాల సమస్యలపై స్థానికులతో మాట్లాడారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహాలక్ష్మి నాయుడు, మలేరియా ఇన్‌స్పెక్టర్ సూరిబాబు, శానిటరీ సూపర్‌వైజర్ బడే అమ్మోరు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### రెండు దశాబ్దాల స్నేహబంధం



గురువులను సత్కరిస్తున్న పూర్వ విద్యార్థులు

కొమ్మాది : వారంతా 2004వ సంవత్సరంలో శ్రీ విజ్ఞాన జ్యోతి జూనియర్ కాలేజ (భీమిసింగి)లో ఇంటర్మీడియట్ చదువుకున్న విద్యార్థులు. చదువులు పూర్తయి, ఉద్యోగాలు..వ్యాపారాలు చేస్తూ వేర్వేరు ప్రాంతాల్లో స్థిరపడ్డారు. దాదాపు 20 సంవత్సరాల తర్వాత శుక్రవారం కలుసుకున్నారు. వారి అపూర్వ కలయికకు భీమిలి బీచ్‌రోడ్డులోని ఓ రిసార్ట్ వేదికైంది. అలనాటి ముచ్చట్లు.. నేటి విశేషాలతో గంటలు క్షణాల్లా గడిచిపోయాయి. తమ కళాశాల పేరుతో సేవాకార్యక్రమాల నిర్వహణకు ప్రణాళిక రూపొందించారు. తమ అధ్యాపకులను సత్కరించారు. త్వరలోనే మళ్లీ కలుద్దామంటూ మిత్రబృందం వీడ్కోలు తీసుకుంది. ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు భరత్, నవీన్, సత్యారావు, గోపి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### పద్మనాభం సీఐగా శ్రీధర్ బాధ్యతల స్వీకరణ



పద్మనాభం: పద్మనాభం సీఐగా సీహెచ్ శ్రీధర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన వీఆర్ నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇంత వరకు ఇక్కడ సీఐగా పనిచేసిన ఎస్.సన్యాసినాయుడును బదిలీ చేస్తూ కమిషనర్ కార్యాలయంలో రిపోర్టు చేయాలని పోలీస్ కమిషనర్ రవిశంకర్ ఉత్తర్వులు జారీ చేశారు.

### అంబేడ్కర్‌కు నివాళి



పద్మనాభం జంక్షన్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ రాంబాబు

పద్మనాభం: విజయవాడలో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి 206 అడుగుల డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన సందర్భంగా శుక్రవారం పద్మనాభం జంక్షన్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీపీ కంటుబోతు రాంబాబు, వైస్ ఎంపీపీ ఈర్ల రాజేశ్వరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల శాఖ అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, నాయకులు ఈర్ల ఈశ్వరరావు, సుంకర బంగారప్పడు, తాలాడ పద్మనాభం, బోని సన్యాసినాయుడు, కొత్తపలి సత్యనారాయణ, బొలె అప్పలనాయుడు, సుంకర నారాయణ రావు, ములపర్తి పైడిరాజు పాల్గొన్నారు.


సాక్షి

మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా! లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!

సంప్రదించవలసిన నెంబరు

భీమిలి

9493185214

సాక్షి


# 'భీమిలి'లో ప్రతిష్టాత్మకంగా సీఎం సమావేశం

- సమష్టి కృషితో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం
- ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పిలుపు



భీమిలి క్యాంప్ కార్యాలయంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

భీమునిపట్నం: ఈ నెల 25న భీమిలి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర సమీక్ష సమావేశాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. భీమిలిలోని తన క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నాలుగు వార్డులకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమావేశంలో ఇప్పటివరకు ప్రజలకు జరిగిన మేలు, జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల గురించి పూర్తిస్థాయిలో వివరిస్తారని చెప్పారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే అందరికీ జరిగే మరింత మేలు గురించి తెలియజేస్తారన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలు, అసత్య ప్రచారాలను పూర్తిగా ప్రజల దృష్టికి తీసుకెళ్లి వాటిని తిప్పికొడతామన్నారు. ఎంతో ప్రాధాన్యం గల ఈ సమావేశానికి పార్టీలోని ప్రతి ఒక్కరూ తరలి రావాలన్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యురాలు కొప్పల ప్రభావతి, నాయకులు అల్లిపిల్లి నర్సింగరావు, అక్కరమాని రామునాయుడు, జగ్గుపల్లి ప్రసాద్, కొప్పల రమేష్, భాస్కరరెడ్డి, శిల్ల వంశీరెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

**పార్టీకి కార్యకర్తలే పునాది**

ఆనందపురం: వైఎస్సార్‌సీపీకి కార్యకర్తలే పునాదులని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ఈ నెల 25న జరగనున్న ఉత్తరాంధ్ర పార్టీ సమావేశాన్ని విజయవంతం చేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలతో శుక్రవారం ఆనందపురంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉత్తరాంధ్రలోని 34 నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలతో నిర్వహించనున్న సమావేశానికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యేటట్టు చూడాలని కోరారు. పార్టీలోని దిగువ స్థాయి కార్యకర్తలతో కూడా ముఖ్యమంత్రి జగన్ మాట్లాడే అవకాశం ఉందన్నారు. వైఎస్సార్‌సీపీ కోసం పనిచేస్తున్న ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, వైఎస్ జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనంతరం ఆడుదాం ఆంధ్రా పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే ముత్తంశెట్టి క్రీడా సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు, పార్టీ మండల అధ్యక్షుడు బంక సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, బంటుబిల్లి మణిశంకర నాయుడు, బొట్చా రామకృష్ణ, పిన్నింటి వెంకట రమణ, చందక సూరిబాబు, కోన శ్రీను, కోరాడ అప్పలస్వామి నాయుడు, లెంక రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

**కార్యకర్తలారా తరలి రండి**

పీఎం పాలెం: నియోజకవర్గంలో ఈ నెల 25న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరగనున్న భారీ బహిరంగ సభకు కార్యకర్తలు భారీగా తరలి రావాలని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. పీఎం పాలెం అవంతీ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన 5, 6, 7, 8 వార్డుల నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ మళ్లీ విజయం సాధించి.. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోమారు సీఎం పీఠంపై అధిష్టింప జేయడంలో కార్యకర్తలు, నాయకులు రెట్టించిన ఉత్సాహంతో పనిచేయాలన్నారు. గత ఎన్నికల మాదిరి సైనికులుగా పనిచేసి భీమిలి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరేయడానికి సమష్టిగా కృషి చేయాలని కోరారు. స్థానిక నాయకులు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ఎమ్మెల్యే ముత్తంశెట్టి - కార్యకర్తలు, ప్రజలకు మధ్య విడదీయని అనుబంధం ఏర్పడిందన్నారు. ఎమ్మెల్యే ప్రజల్లో కలిసిపోయారన్నారు. ముందుగా జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి మాట్లాడుతూ స్థానిక సమస్యలు తెలియజేస్తే తక్షణమే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో 8వ వార్డు కార్పొరేటర్ లొడగల అప్పారావు, పార్టీ భీమిలి ఇన్‌చార్జి మహేష్, స్థానిక నాయకులు పోతిన శ్రీనివాసరావు, బొట్చా అప్పలరాజు, పోతిన హనుమంత రావు, చెన్నాదాస్ కృష్ణమూర్తి పాత్రుడు పిళ్లా సూరిబాబు, రాయిన సాయి కుమార్, గుడ్ల పోలిరెడ్డి జామి శివకుమార్, కె.వరలక్ష్మి, తదితర నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ఆనందపురం: మాట్లాడుతున్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు



పీఎం పాలెం : మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి

## ప్రత్యేక కృతజ్ఞతలు



వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులుకు కృతజ్ఞతలు తెలుపుతున్న పేడాడ రమణి కుమారి

కొమ్మాది: వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలిగా నియమితులైన అంబేడ్కర్ విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యురాలు పేడాడ రమణికుమారి ఎండాడలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం జిల్లా అధ్యక్షుడు కోలా గురువులును, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె.రాజులను మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విశాఖపట్నం జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షుడు ఉమా మహేశ్వరరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి పిలా ప్రేమ్‌కిరణ్, కంచరన గాయత్రి, వాసుపల్లి మసేనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 22న శోభాయాత్ర

**అయోధ్య రాముడి ప్రాణప్రతిష్ట సందర్భంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు**

తగరపువలస: అయోధ్య రామ మందిరంలో రామచంద్రుడి ప్రాణప్రతిష్ట సందర్భంగా ఈ నెల 22న చిట్టివలస జ్యూట్‌మిల్లు రామాలయంలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అర్చకులు ఆకెళ్ల భాగ్యరాజా, రవి గణేష్ శర్మ శ్రీకారం చుట్టారు. ఉదయం నుంచి ఆలయంలో శ్రీరామ గాయత్రి హోమం, శ్రీరామ నామ సంకీర్తన భజనలు నిర్వహిస్తారు. సాయంత్రం సీతారామ లక్ష్మణ సహిత ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహాలతో శోభాయాత్ర నిర్వహించనున్నారు. ఈ యాత్ర చిట్టివలసలో ప్రారంభమై తగరపువలస వీధుల్లో సాగనుంది. కోలాటం, బాణసంచా సందడితో పాటు ప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు.

# జోన్-3లో సత్వరమే విద్యుత్ కనెక్షన్లు

**ఏపీఈపీడీసీఎల్ ఈఈ శ్రీనివాసరావు**



మధురవాడ: ఏపీఈపీడీసీఎల్ మధురవాడలోని విశాఖ-3 కార్యాలయం పరిధిలో విద్యుత్ కనెక్షన్లు సత్వర మంజూరుకు మరిన్ని చర్యలు చేపడుతున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(ఈఈ) పి.శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జోన్ పరిధిలోని మధురవాడ, భీమిలి, ఆనందపురం, గోపాలపట్నం, పెందుర్తి-5 సబ్ డివిజన్లలో గల అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, సెక్షన్ కార్యాలయాల్లో 16 మంది ఏఈలు ఉన్నారన్నారు. అపార్ట్‌మెంట్లు, ఇతర నివాస, వ్యాపార, పారిశ్రామిక తదితర సర్వీసులు నిర్దిష్ట కాల పరిమితిలోనే మంజూరు చేయాల్సి ఉందని చెప్పారు. సెక్షన్ కార్యాలయాల్లో కొత్త విద్యుత్ కనెక్షన్‌ల మంజూరు, సమస్యల పరిష్కారంలో ఎటువంటి జాప్యం జరిగినా నేరుగా తమను కార్యాలయంలో లేదా 94906 06924 నంబర్‌లో సంప్రదించవచ్చునని సూచించారు. జోన్ పరిధిలో మరమ్మతులకు గురైనా, వాలిపోయి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ పోల్స్ తదితర ఏరకమైన ఇబ్బందులు, సమస్యల పరిష్కారంలో జాప్యం జరిగినా తమను సంప్రదించాలని కోరారు.

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు
- 6వ వార్డులో 'గడప గడపకు మన ప్రభుత్వం'



సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

కొమ్మాది: వివక్షకు తావులేకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. జీవీఎంసీ 6వ వార్డు కొమ్మాది, కే1, కే2, కే3 కాలనీల్లో శుక్రవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించే చర్యలు చేపట్టారు. చంద్రబాబు హయాంలో టిడిపి జెండా పట్టుకున్న వారికి మాత్రమే ప్రభుత్వ పథకాలు అందేవన్నారు. నేడు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పేదరికమే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని వెల్లడించారు. అందుకే ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. 95 శాతం హామీలను నెరవేర్చిన ఖ్యాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కిందని కొనియాడారు. తమ ప్రాంతంలో శ్మశానవాటికి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వాటి కోసం ఎక్కడైనా స్థలం కేటాయించాల్సిందని ఇక్కడ ప్రాంత వాసులు ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాస్‌రావును కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ముత్తంశెట్టి ప్రియాంక, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు బొట్చా అప్పలరాజు, వివిధ విభాగాల అధ్యక్షులు రాయని సాయి, గుంటుబోయిన సంజీవ్ యాదవ్, వరలక్ష్మి, రేణుక, అవతార్ సింగ్, పిల్లా సూరిబాబు, పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు, రమణమూర్తి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్‌లో ప్రతిభావంతులకు అ'పూర్వ' కానుక

**నగదు పురస్కారాలు అందించిన 1969-71 బ్యాచ్ విద్యార్థులు**



విద్యార్థులకు నగదు పురస్కారం అందిస్తున్న పూర్వ విద్యార్థులు

భీమునిపట్నం: భీమిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1969-71లో చదువుకున్న పూర్వ విద్యార్థులు ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు పురస్కారాలు అందించారు. గత సంవత్సరంలో ఇంటర్మీడియట్‌లో అన్ని గ్రూపుల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన ఎనిమిది మంది విద్యార్థులకు రూ.7,500, రూ.5000 చొప్పున అందజేశారు. కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కె.మానవేంద్రరావు, పి.ఎస్.చంద్, ఎం.రామకృష్ణ, ప్రభాకరరావు, రామకృష్ణారావు, బాబాజీ తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ 55 సంవత్సరాల క్రితం ఈ కళాశాలలో చదువుకున్న తాము మళ్లీ ఇక్కడికి రావడం ఆనందంగా ఉందన్నారు. చదువులో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఇలా నగదు పురస్కారాలు అందిస్తున్నామని చెప్పారు. ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి.సూర్యప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# 'సురక్ష'ను సద్వినియోగం చేసుకోవాలి

**డీఎంహెచ్‌వో జగదీశ్వరరావు**



వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న జగదీశ్వరరావు

పద్మనాభం: ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను రోగులు సద్వినియోగం చేసుకోవాలని డీఎంహెచ్‌వో జగదీశ్వరరావు సూచించారు. కోరాడలో శుక్రవారం నిర్వహించిన సురక్ష శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రోగుల చెంతకు కార్పొరేట్ వైద్యం అందిస్తోందన్నారు. శిబిరాన్ని కోరాడ సర్పంచ్, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు ప్రారంభించారు. 622 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు రవీంద్ర నాయక్, సుప్రజ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

ఆనందపురం: మండలంలోని పందలపాక పంచాయతీకి చెందిన గంటాపేట నుంచి తర్లువాడ పంచాయతీలను కలుపుతూ ఉపాధి హామీ నిధులు రూ.10 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బి.ఆర్.బి.నాయుడు, మాజీ సర్పంచ్ మజ్జి వెంకటరావు, ఎంపీటీసీ సభ్యుడు విజినిగిరి అప్పలనాయుడు, పంచాయతీరాజ్ ఏఈఈ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇస్కాన్‌లో 'వేదవ్యాస ప్రియస్వామి మహరాజ్'

**భగవద్గీతలోని భక్తియోగంపై అనుగ్రహ భాషణం**



స్వామీజీని సత్కరిస్తున్న మాతాజీ నితాయి సేవిని

కొమ్మాది: సనాతన ధర్మ ప్రచారంలో భాగంగా ప్రపంచవ్యాప్తంగా పర్యటిస్తున్న వేదవ్యాస ప్రియ స్వామి మహరాజ్ శుక్రవారం సాగర్‌నగర్‌లోని ఇస్కాన్ టెంపుల్‌కు విచ్చేశారు. స్వామీజీకి ఇస్కాన్ అధ్యక్షుడు సాంబదాస్ ప్రభూజీ, మాతాజీ నితాయి సేవిని భక్త బృందంతో కలసి సాదర స్వాగతం పలికారు. శ్రీకృష్ణుడికి నిజమైన భక్తునిగా ఉండటం ఎలా, శ్రీ కృష్ణుడు ఏవిధమైన భక్తులతో ప్రియంగా ఉంటారనే అంశాలను భగవద్గీతలోని భక్తి యోగం నుంచి ఆయన విశదీకరించారు. భక్తులకు ఉండవలసిన లక్షణాలపై ఆయన అనుగ్రహ భాషణం చేశారు. అనంతరం మందిరంలోని రాధాకృష్ణులకు, సుభద్ర, బలభద్ర జగన్నాథ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## పగిలిన పైప్‌లైన్‌కు మరమ్మతులు

మధురవాడ: జీవీఎంసీ 5వ వార్డు బోరవానిపాలెం జాతీయ రహదారిని ఆనుకుని గెడ్డ వద్ద జీవీఎంసీ తాగునీటి పైపులైన్‌కు సిబ్బంది మరమ్మతులు చేస్తున్నారు. ఇక్కడ బోని పంప్ హౌస్ నుంచి మధురవాడ పరిసర ప్రాంతాలకు తాగునీరు సరఫరా చేసే పైపులైన్ రెండు రోజుల క్రితం పగిలింది. దీంతో అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి, నీటి వృథాను తాత్కాలికంగా కట్టడి చేసింది. శుక్రవారం పూర్తి స్థాయిలో మరమ్మతులు ప్రారంభించామని ఏఈ సురేష్ తెలియజేశారు.

## 'ఆసరా'తో ఆర్థిక స్వావలంబన

పద్మనాభం: ఆసరా పథకం ద్వారా రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న సొమ్ముతో పాటు బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకుని స్వయం సహాయక సంఘాల సభ్యులు జీవనోపాధిని మరింత మెరుగుపరుచుకోవాలని డీఆర్‌డీఏ పీడీ ఎం.శోభారాణి సూచించారు. రేవిడి పంచాయతీ రౌతులపాలెం గ్రామాన్ని శుక్రవారం సందర్శించిన ఆమె ఎస్సీ కాలనీలో కుల గణన సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా బీసీ కాలనీలో స్వయం సహాయక సంఘాల సభ్యులతో అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పద్మనాభం మండలంలో ఆసరా ద్వారా మూడు విడతల్లో 1186 సంఘాలకు చెందిన 12,575 మంది స్వయం సహాయక సంఘాల సభ్యులు రూ.33 కోట్లు లబ్ధి పొందారన్నారు. నాల్గో విడతలో రూ.10.99 లక్షలు సభ్యుల ఖాతాల్లో జమ చేస్తారని తెలిపారు. పెరటి కోళ్లు, కూరగాయల తోటలు పెంచుకుని ఆర్థిక స్వావలంబన సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, వైఎస్సార్ క్రాంతి పథం ఏరియా కో-ఆర్డినేటర్ సత్యం నాయుడు, ఏపీఎం ప్రభాకర్ పాల్గొన్నారు.

## యోగి వేమనకు నివాళి



వేమన చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న విద్యార్థులు

తగరపువలస: సుప్రసిద్ధ ప్రజాకవి, సంఘ సంస్కర్త యోగి వేమన జయంతి సందర్భంగా భీమిలి ఆదర్శ ప్రేమీ మండలి విద్యార్థులు శుక్రవారం ఆయన చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. మండలి అధ్యక్షుడు కె.ఎస్.ఆర్.కృష్ణారావు మాట్లాడుతూ వేమన పద్యాలు నిత్యజీవన సత్యాలని తెలియజేశారు. చిన్న చిన్న పదాల్లో జీవిత సత్యాలను పొందుపరిచేవారన్నారు. వేమన జీవిత చరిత్రపై విద్యార్థులకు ఇటీవల నిర్వహించిన ఉపన్యాస, వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో భీమిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సూర్యప్రసాద్ పాల్గొన్నారు.

# పక్కాగా కుల గణన



జెడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు ఇంటి వద్ద కుల గణన వివరాలు సేకరిస్తున్న అధికారులు



కుల గణనను పర్యవేక్షిస్తున్న జెడ్సీ కనకమహాలక్ష్మి

ఆనందపురం: కుల గణన సర్వేలో వివరాలన్నీ పక్కాగా సేకరించాలని ఎంపీడీవో అడపా లవరాజు సిబ్బందికి సూచించారు. మండలంలో శుక్రవారం ప్రారంభమైన కుల గణన సర్వేను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పలు విధాన నిర్ణయాలు తీసుకోవడానికి కుల గణన సర్వే ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో సిబ్బంది ఇంటింటికీ వెళ్లి మొబైల్ యాప్ ద్వారా వివరాలు సేకరిస్తున్న దృష్ట్యా పూర్తి వివరాలు అందించాలని కోరారు. ఈ ప్రక్రియ ఈ నెల 28 వరకు కొనసాగుతుందని చెప్పారు. 2011 జనాభా లెక్కలు ప్రకారం మండలంలోని 26 పంచాయతీల్లో 60,789 మంది జనాభా ఉండగా అందులో 30,739 మంది పురుషులు, 30,050 మంది మహిళలు ఉన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు, ఎంపీపీ మజ్జి శారదా ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

**జోన్-2 పరిధిలో..**

మధురవాడ: జీవీఎంసీ మధురవాడ జోన్-2లో కుల గణన శుక్రవారం ప్రారంభమైంది. జోన్‌లోని భీమిలి, విశాఖ తూర్పు నియోజకవర్గాల పరిధిలోని గాంధీనగర్, ఆదర్శనగర్ తదితర ప్రాంతాల్లో కార్యక్రమాన్ని ప్రారంభించారు. జోనల్ కమిషనర్ కె.కనకమహాలక్ష్మి ఆయా ప్రాంతాలలో పర్యటించి కుల గణనను పర్యవేక్షించారు. ఆమె మాట్లాడుతూ గణన పకడ్బందీగా, సకాలంలో నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీడీ గంగాధర్ పాల్గొన్నారు.

## తెలగ కులస్తులను బీసీలో చేర్చాలని వినతి



డిప్యూటీ తహసీల్దార్ సుధాకర్‌కు వినతిపత్రం ఇస్తున్న తెలగ కుల ప్రతినిధులు

మధురవాడ: తెలగ కులస్తులను బీసీలో చేర్చాలని మధురవాడకు చెందిన పలువురు ప్రతినిధులు శుక్రవారం విశాఖ రూరల్ మండల డిప్యూటీ తహసీల్దార్ సుధాకర్‌కు వినతిపత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర తెలగ కుల ప్రతినిధి పీవీఆర్ సూచనల మేరకు వినతిపత్రం ఇచ్చినట్టు చెప్పారు. ఆర్థికంగా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందడంలో వెనుకబడి ఉన్న తమ కులాన్ని బీసీలో చేర్చేలా ప్రభుత్వానికి తమ అభ్యర్థనను పంపించాలని కోరారు. మధురవాడ ప్రాంత తెలగ కుల సంఘ నాయకులు సామిరెడ్డి నరసింహమూర్తి, మానం శ్రీను, సంకాబత్తుల సతీష్, పల్లంటి రమేష్‌లు పాల్గొన్నారు.

ఆనందపురం: ఉత్తరాంధ్ర తెలగ సామాజికవర్గ ప్రజలు వెనుకబడి ఉన్నందున తమను బీసీలో చేర్పించాలని కోరుతూ శుక్రవారం తహసీల్దార్ లోకవరపు రామారావుకు ప్రతినిధులు వినతిపత్రం అందించారు. ఉత్తరాంధ్రలోని తమ ప్రతినిధి పల్లంట్ల వెంకట రామారావు పిలుపు మేరకు వినతిపత్రం అందించామని వారు తెలిపారు. కూరాకుల మురళి, వెంకటేష్, ఉమా, సూరకత్తుల నారాయణరావు, తాటిశెట్టి దొరబాబు, గుండు మరళి, ఆకుల అభి, మాదాసు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభం: ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వెనుకబడిన తమకు బీసీ రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ శుక్రవారం తెలగ కులస్తులు తహసీల్దార్ కె.వేణుగోపాల్‌కు వినతిపత్రం ఇచ్చారు. మాజీ జెడ్పీటీసీ సభ్యుడు కె.దామోదరరావు, మండల తెలగ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


Karur Vysya Bank

ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

డివిజనల్ ఆఫీస్, డి.నెం.47-10-15, మొదటి అంతస్తు, ఎ.జె.అవెన్యూ, పాలాక్స్ స్కూల్ ఎదురుగా, 2వ లేన్, ద్వారకానగర్, విశాఖపట్నం-16

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 8(1) ప్రకారం

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్ 2002 (యాక్టు 54, 2002) ప్రకారం ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్, పెందుర్తి బ్రాంచ్, విశాఖపట్నం అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 సెక్షన్ 13(12) లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఋణగ్రహీతలు/హామీదారు(లు): 1. శ్రీమతి వెంకటలక్ష్మి శశికళ ఎమ్, భర్త : శేష జోగారావు ఎమ్, ఇ.నెం.1-98/ఎ, శొంట్యాం, ఆనందపురం, మామిడిలోవ గ్రామం, గండిగుండ, విశాఖపట్నం - 531173. 2. శ్రీ నారాయణరావు ఎమ్, తండ్రి : రామదాసు, సీనియర్ మేనేజర్, శ్రీ వెంకటేశ్వర భక్తి ఛానల్, అలిపిరి గెస్ట్ హౌస్, అలిపిరి, తిరుపతి - 517507 వారిని బకాయి సొమ్ము రూ.13,11,730.36 పై. (అక్షరాల పదమూడు లక్షల పదకొండు వేల ఏడు వందల ముప్పై రూపాయల ముప్పై ఆరు పైసలు మాత్రమే) (అకౌంట్ నెం. 4804776000000013) అను నోటీసు ముట్టిన 60 రోజుల లోపుగా చెల్లించవలసినదిగా తేది.11-10-2023న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

బకాయి సొమ్ము చెల్లించుటలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ తేది.17-01-2024న దిగువ ఉదహరించబడిన ఆస్తిని స్వాధీనత తీసుకోవడమైనదని బకాయిదారునికి మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

సదరు ఆస్తులకు సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదనీ, ఎటువంటి లావాదేవీలైనా రూ.13,56,191.36 పై. (అక్షరాల పదమూడు లక్షల యాభై ఆరు వేల నూట తొంభై ఒక్క రూపాయల ముప్పై ఆరు పైసలు మాత్రమే) (అకౌంట్ నెం. 4804776000000013) + తేది: 06-01-2024 నుండి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతో కలిపి ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్, పెందుర్తి బ్రాంచ్, విశాఖపట్నం వారి ఛార్జికి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీతలు / హామీదారులు మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించటమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకొనుటకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు:

ఆనందపురం మండలం, మామిడిలోవ గ్రామం & పంచాయితీ, ఎస్.నెం.67/2, డోర్ నెం.1-98/ఎ వద్ద 196.55 చ.గుల విస్తీర్ణంతో గల నివాస భవనం గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నెం.379/2016, తేది.28.01.2016 ప్రకారం శ్రీమతి వెంకట లక్ష్మి శశికళ ఎమ్, భర్త : శేష జోగారావు ఎమ్, గారి పేరున కలదు. హద్దులు: ఉత్తరం: కోరుకొండ అప్పారావు గారి భూమి, తూర్పు: దాత యొక్క మిగిలిన ఇల్లు మరియు ఉమ్మడి దారి, పడమర: ఇతరుల ఇల్లు, దక్షిణం: గ్రామకంటం.

తేది: 17-01-2024
స్థలం: విశాఖపట్నం

అధీకృత అధికారి
ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్
పెందుర్తి బ్రాంచ్, విశాఖపట్నం